ఎన్నికల హామీ ఏమైంది?

పెన్షనర్లకు పెండింగ్ డీఏలను మంజూరు చేయండి | సీఎం రేవంత్‌రెడ్డికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ
నేటి క్యాబినెట్ మీటింగ్‌లో నిర్ణయం తీసుకోండి | పెన్షనర్స్ అసోసియేషన్ డిమాండ్

సిటీబ్యూరో, జూన్ 20 (నమస్తే తెలంగాణ): తెలంగాణ ప్రభుత్వ పెన్షనర్లకు పెండింగ్‌లో ఉన్న నాలుగు డీఏలను వెంటనే మంజూరు చేయాలని సీఎం రేవంత్‌రెడ్డికి రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్స్ అసోసియేషన్ విజ్ఞప్తి చేసింది. గురువారం మలక్‌పేటలోని అసోసియేషన్ కార్యాలయంలో అత్యవసర కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేశారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ తమ మ్యానిఫెస్టోలో రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు, పెన్షనర్లకు ఇచ్చిన హామీ మేరకు డీఏలు విడుదల చేయాలని అసోసియేషన్ అధ్యక్షుడు మారం భరత్‌రెడ్డి, సెక్రటరీ జనరల్ చోళ ఓం ప్రకాశ్ యాదవ్ డిమాండ్ చేశారు.

శుక్రవారం జరిగే క్యాబినెట్ సమావేశంలో పెన్షనర్స్‌కు రావాల్సిన నాలుగు డీఏ, డీఆర్‌లపై సానుకూలంగా నిర్ణయం తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో అసోసియేషన్ నాయకులు గోరంట్ల ప్రసాద్, మదన్ మోహన్ రావు, కృష్ణమూర్తి, మోహన్ సింగ్, సుదర్శన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

PUBLIC NOTICE

In reply to the public notice dt. 20-3-2024 issued by the D. Amarnath Reddy Advocate on behalf of his client M/s. Vikas Reddy and Co. and others, after seeing the public notice my client J.B. Infra group to bring the real facts to the general public by giving this reply notice.

M/s. Vikas Reddy and Co. and others filed false suit for specific performance cancellation/declaration of sale deed vide O.S.No. 6 of 2023 on the file of Hon'ble Principal District Judge, Vikarabad, Telangana against my client and 285 members. In respect of land in Sy.No. 30, 31, 32, 33, 34, 35, 36, 37, 38, 102, 250, 241, 242, 252, 253, 28 & 29 to an extent of AC 108.23 Gts at Kesaram Village of Mominpet Mandal, Rangareddy District, Located in Sy. No. 102, 103, 104, 105, 141, 142, 143, 144, 138,134, 148,147,145,149, 150, 151, 152, 159, 160, 163, 164, 158, 16,18,1074,1474,144 etc., to an extent of Ac 109.00 Gts at Veerlapally village of Marpally Mandal & Located in Sy.No 119,120,121,35 & 36 etc., to an extent of Ac. 35.07 Gts at Yenkepally Village of Mominpet Mandal, Ranga Reddy District, presently in Vikarabad District, Telangana against my client and other 285 members.

M/s. Vikas Reddy and Co. and others in their pleadings in O.S.No.6 of 2024 created/setup a false story that they entered into oral agreement in the year 2014 with my client to purchase of lands on their behalf of an extent of Ac 500.00 Gts., at Kesaram and Yenkapally Village of Mominpet Mandal Vikarabad District, Veerlapally village of Marpally Mandal Vikarabad District. The Hon'ble court not grant any interim orders on their favour.

In fact, my client as started purchasing the lands from 2015 onwards by entering into AGPA's with pattadars and sold same to the perspective purchasers till 2019. after purchase, the purchasers got mutated their names in revenue records and the revenue authorities issued pattaas books in their names. In the year 2021 on awards the JB infra group and its parents have purchased the land in above Survey numbers and along with their land they have entered into development agreement with neigbouring land owners and developing the land in residential plots by obtaining permission from DTCP, vide LP. No. 115/2023/H, dt. 23-5-2023

After seeing the development of land made by my clients, M/s. Vikas Reddy and Co. and others created a false story and filed the above suit without any valid documents to blackmail and harass my client and given public notice to misguide general public.

In view of the above facts I hereby informed to general public, not to take into consideration of public notice date 20-3-2024.

Place: Hyderabad,
Date: 21-06-2024

Sd/- **J. RAJESHWAR RAO,** B.Com., LL.B., Advocate.
H.No.16-11-1/5/12, Saleemnagar colony-1,
Near Sapphire Function Hall, New Malakpet, Hyderabad-36. Cell: 9848994225.

కమిషనరేట్ కార్యాలయంలో ఐటీ సెల్ బృందాన్ని అభినందించిన రాచకొండ సీపీ తరుణ్ జోషి

కేసుల దర్యాప్తులో ఐటీ సెల్ పాత్ర కీలకం

రాచకొండ సీపీ తరుణ్ జోషి

సిటీబ్యూరో, జూన్ 20 (నమస్తే తెలంగాణ): కేసుల దర్యాప్తులో ఐటీ సెల్ ప్రముఖ పాత్ర పోషిస్తున్నదని రాచకొండ పోలీస్ కమిషనర్ తరుణ్‌జోషి అన్నారు. గురువారం కమిషనరేట్ కార్యాలయంలో ఐటీ సెల్ బృందాన్ని ఆయన అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చైన్ స్నాచింగ్‌లు, దోపిడీ, దొంగతనాలు, హత్యలు, రోడ్డు ప్రమాదాలు.. ఇలా పలు కేసుల్లో సీసీ కెమెరాల సాక్ష్యాధారాలను సేకరించి సాంకేతికంగా దర్యాప్తు అధికారులకు వెన్నుదన్నుగా నిలుస్తున్నారని అన్నారు. ఈ సందర్భంగా ఐటీ సెల్ ఏసీపీ నరేందర్‌గౌడ్, ఇన్‌స్పెక్టర్ సుధాకర్ తదితర అధికారులకు సీపీ నగదు పురస్కారాలతో అభినందించారు.

నాలుగు రోజులుగా మత్తులో జోగుతూ..

కేబీఆర్ వాక్‌వేలో తిష్టవేసిన యువకులు అరెస్టు

బంజారాహిల్స్, జూన్ 20: నాలుగు రోజులుగా మత్తులో జోగుతూ.. కేబీఆర్ వద్ద తిష్టవేసిన ఇద్దరు యువకులను బంజారాహిల్స్ పోలీసులు అరెస్టు చేశారు. పోలీసుల కథనం ప్రకారం.. త్రిపురకు చెందిన బూబాగ్ సింగ్ (23), మణిపూర్‌కు చెందిన వికాస్ (25) ఆరు నెలల కిందట నగరానికి వచ్చారు. ఫిలింనగర్‌లో కొంత కాలం సెక్యూరిటీ గార్డుగా పనిచేశారు. తరచూ మద్యం, గంజాయి సేవిస్తుండటంతో ఇటీవల ఉద్యోగం నుంచి తొలగించారు. దీంతో మరింత మత్తుకు బానిసయ్యారు. జూబ్లీహిల్స్ రోడ్‌నం.45 ఎదురుగా ఉన్న కేబీఆర్ పార్కు వాక్‌వేలో బండరాళ్ల కింద తిష్టవేశారు. గురువారం సాయంత్రం కేబీఆర్ పార్కు వద్ద పుట్ పెట్రోలింగ్ నిర్వహిస్తున్న ఇంటర్‌సెప్టర్ పోలీసులు వారిని గుర్తించారు. పూర్తిగా మత్తులో ఉండటంతో పాటు వారు ఉన్న ప్రాంతంలో చెల్లాచెదురుగా ఇంజెక్షన్లు, తాగి పడేసిన సిగరేట్లు, మత్తు కలిగించే టాబ్లెట్లు లభించాయి. దీంతో అనుమానం వచ్చిన పోలీసులు వారిని విచారించగా, చాలా కాలంగా వారు మత్తు పదార్థాలకు బానిసలయ్యారని, ఇటీవల కాలంలో డ్రగ్స్ దొరకకపోవడంతో ఆన్‌లైన్ ద్వారా కొన్ని మత్తు టాబ్లెట్లను తెప్పించుకొని వాటిని తీసుకుంటున్నారని తేలింది. నాలుగు రోజులుగా తిండి లేకుండా ఇక్కడే మత్తులో ఉన్నట్లు గుర్తించారు. వారిని అదుపులోకి తీసుకొని పోలీసులకు అప్పగించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి, అరెస్టు చేశారు.

మత్తు ఇంజెక్షన్లు, టాబ్లెట్లతో పట్టుబడిన యువకులు

పాఠశాల పనులు పూర్తిచేయండి..

సిటీబ్యూరో, జూన్ 20 (నమస్తే తెలంగాణ): అమ్మ ఆదర్శ పాఠశాలల పనులు త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సంబంధిత అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో గురువారం అమ్మ ఆదర్శ పనుల పురోగతిపై ఆయన సమీక్షించారు. ఈ సమావేశంలో డీఈఓ రోహిణీ తదితరులు పాల్గొన్నారు.

విదేశాల్లో ఉద్యోగం పేరిట మోసం

దుండిగల్, జూన్ 20: విదేశాల్లో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం ఇప్పిస్తామని మోసగించారు. ఈ ఘటన బాచుపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. నిజాంపేట రెడ్డీస్ అవెన్యూస్‌లో నివాసముండే సుంకర శ్రీనివాస్ సాఫ్ట్‌వేర్ ఉద్యోగి. గతేడాది లండన్‌లో ఉద్యోగం కోసం క్రియేటివ్ వీసా అనే కన్సల్టెన్సీ ద్వారా ప్రవీణ్ రాజమండ్రును సంప్రదించాడు. ప్రవీణ్‌తో పాటు అశోక్, లక్ష్మణ్, కోటిరెడ్డి అనే వ్యక్తులు సంస్థ ప్రతినిధులుగా పరిచయం చేసుకొని రూ.15.6 లక్షలు వసూలు చేశారు. వీసా వచ్చిన తర్వాత హెల్త్ ఇన్సూరెన్స్ కోసం రూ.3.2 లక్షలు కట్టించారు. ఈ ఏడాది జనవరిలో యూకే వెళ్లిన శ్రీనివాస్ అక్కడి కంపెనీలో సంప్రదించగా ఉద్యోగం ఇవ్వలేదు. ఇండియా తిరిగి వచ్చి ప్రవీణ్‌తోపాటు మిగతా వారిని సంప్రదించగా.. పొరపాటు జరిగిందంటూ, ఈ ఏడాది జూన్‌లో యూకే పంపించారు. సదరు కంపెనీలో చేరేందుకు శ్రీనివాస్ సంప్రదించగా.. రెండోసారి కూడా మోసానికి గురై నట్టు తెలుసుకున్నాడు. హైదరాబాద్‌కు తిరిగి వచ్చిన అతడు ఈ విషయమై కన్సల్టెన్సీ ప్రతినిధులను ఫోన్‌లో సంప్రదించాడు. తిరిగి డబ్బులు ఇవ్వడం గానీ.. లేదా జాబ్ ఇప్పిస్తామని నమ్మబలికారు. ఆ తర్వాత ఫోన్ చేయగా నంబర్ బ్లాక్ చేయడంతోపాటు స్పందించడంలేదు. డబ్బులు తీసుకొని మోసగించిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేయగా.. గురువారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

అప్పుల బాధతో వ్యక్తి ఆత్మహత్య

కాచిగూడ, జూన్ 20: ఆఫీస్‌బాయ్ ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కాచిగూడ ఇన్‌స్పెక్టర్ లక్ష్మీకాంత్‌రెడ్డి, ఎస్సై హెచ్. నరేశ్ తెలిపిన ప్రకారం.. సుందర్‌నగర్ నివాసి మహేశ్(35) ఎస్‌బీఐలో ఆఫీస్‌బాయ్. కొంత కాలంగా మద్యానికి బానిసై అప్పులు చేశాడు. గురువారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫ్యాన్‌కు ఉరివేసుకున్నాడు. మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం పోలీసులు ఉస్మానియా దవాఖానకు తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

రైళ్లలో చోరీలు..

కాచిగూడ: వెంకటాద్రి రైల్లో ప్రయాణిస్తున్న ఓ మహిళ బ్యాగులోంచి గుర్తుతెలియని వ్యక్తులు బంగారు ఆభరణాలు తస్కరించారు. కాచిగూడ రైల్వే ఇన్‌స్పెక్టర్ ఎల్లప్ప కథనం ప్రకారం.. తిరుపతికి చెందిన శంకరమ్మ బుధవారం వెంకటాద్రి రైల్లో కాచిగూడ రైల్వేస్టేషన్‌కు వచ్చి, బ్యాగు చూసుకోగా.. అందులో ఉన్న 3 తులాల బంగారు ఆభరణాలను కనిపించలేదు. గురువారం శంకరమ్మ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేపట్టారు.

మరోఘటనలో..: బోయిన్‌పల్లికి చెందిన సతీశ్‌కుమార్ యశ్వంత్‌పూర్ రైల్లో కాచిగూడ రైల్వేస్టేషన్‌కు వచ్చి, బ్యాగు చూసుకోగా.. అందులో ఉన్న 6 గ్రాముల బంగారు ఆభరణాలు, 2 ఫోన్లు, రిస్ట్ వాచ్ కనిపించలేదు. గురువారం సతీశ్‌కుమార్ పోలీసులకు ఫిర్యాదు చేయగా.. కేసు దర్యాప్తు చేపట్టారు.

ప్రమాదకర ప్రయాణం వద్దు

విద్యార్థులకు ఆర్టీసీ సూచనలు

సిటీబ్యూరో, జూన్ 20 (నమస్తే తెలంగాణ): పాఠశాలలు, కాలేజీల ప్రారంభంతో ఆర్టీసీ అధికారులు బస్సుల్లో ప్రయాణంపై దృష్టి సారించారు. సేఫ్టీ డ్రైవింగ్ ఇన్‌స్ట్రక్టర్స్ ఆధ్వర్యంలో నగరంలోని మెహిదీపట్నం, సనత్‌నగర్, దిల్‌సుఖ్‌నగర్ తదితర ప్రాంతాల్లో బస్సుల్లో ప్రయాణంపై నివేదిక రూపొందించారు. చాలా మంది విద్యార్థులు ఫుట్‌బోర్డులపై నిలబడి ప్రయాణం చేస్తున్నారని గుర్తించారు. బస్సులు బస్టాప్‌లకు వస్తున్న క్రమంలోనే విద్యార్థులు నడుస్తున్న బస్సును ఎక్కే ప్రయత్నం చేస్తున్నారని అధికారులు తెలిపారు. ఇలాంటి ప్రయాణం ప్రమాదకరమని ఆర్టీసీ అధికారులు హెచ్చరించారు. ఏ ఒక్క బస్టాండును స్కిప్ చేయకుండా ప్రతీ బస్టాండులో డ్రైవర్లు బస్సులు ఆపుతారని చెప్పారు. బస్సు ఆపనిచో తమ దృష్టికి తీసుకొస్తే చర్యలు తీసుకుంటామన్నారు. డిమాండ్‌ను బట్టి పీక్ అవర్స్‌లో బస్సుల సంఖ్య పెంచుతున్నామని తెలిపారు. విద్యార్థులు జాగ్రత్త వహించి బస్సుల్లో ప్రయాణం చేయాలని విజ్ఞప్తి చేశారు.

అనస్థీషియా తీసుకొని.. నర్సు ఆత్మహత్య

కాచిగూడ, జూన్ 20: ప్రేమించిన వ్యక్తి పెండ్లికి నిరాకరించడంతో అనస్థీషియా తీసుకొని ఓ నర్సు ఆత్మహత్యకు పాల్పడింది. ఈ ఘటన కాచిగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్‌స్పెక్టర్ లక్ష్మీకాంత్‌రెడ్డి, అడ్మిన్ ఎస్సై డి.సుభాష్ కథనం ప్రకారం.. జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు చెందిన నర్సయ్య కుమార్తె ఎ.రమ (23) కొండపూర్‌లోని ఓ దవాఖానలో స్టాఫ్ నర్సు. కొన్నాళ్లుగా మేనభావ సందీప్‌ను ప్రేమిస్తున్నది. ఇటీవల సందీప్ ఆమెను పెండ్లి చేసుకోనని చెప్పాడు. దీంతో మనస్తాపం చెందిన రమ బుధవారం రాత్రి కాచిగూడలోని ఓ ఉమెన్స్ హాస్టల్‌లో ఉంటున్న సోదరి అనులత వద్దకు వచ్చింది. తానే స్వయంగా 3 బాటిళ్ల అనస్థీషియా తీసుకొని.. కోమాలోకి వెళ్లిపోయింది. ఆమెను గమనించి వెంటనే సమీప ప్రైవేటు దవాఖానకు తీసుకెళ్లగా.. అనస్థీషియా ఎక్కువ మోతాదులో తీసుకోవడం వల్ల అప్పటికే మృతి చెందినట్లు డాక్టర్లు ధ్రువీకరించారు. సమాచారం అందుకున్న అడ్మిన్ ఎస్సై అక్కడికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా దవాఖానకు తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్‌స్పెక్టర్ తెలిపారు.



గోల్కొండ, సికింద్రాబాద్, లాల్ దర్వాజా దేవాలయాల కమిటీ సభ్యులు గురువారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిసి ఆషాఢ మాస బోనాలకు ఆహ్వానించారు. ఈ సందర్భంగా సీఎంకు ఆలయ అర్చకులు ఆశీర్వచనం చేశారు.

బార్లు, పబ్‌లలో తనిఖీలు

రవీంద్రభారతి, జూన్ 20 : రాష్ట్రంలో ఫుడ్‌సేఫ్టీ అధికారులు గురువారం పలు బార్లు, పబ్‌లలో తనిఖీలు చేపట్టడాన్ని రాష్ట్ర బార్ అండ్ రెస్టారెంట్ ఓనర్స్ అసోసియేషన్ స్వాగతించింది. ఈ మేరకు హైదరాబాద్‌లోని రాష్ట్ర అసోసియేషన్ కార్యాలయంలో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు దామోదర్‌గౌడ్ మాట్లాడుతూ.. హోటళ్లు, బార్లు, పబ్‌లలో ప్రత్యేక టీమ్‌లు డ్రైవ్ చేపడుతున్నాయని పేర్కొన్నారు. ఈ సమావేశంలో రమ్యకృష్ణ రాజగౌడ్, నరసింహా గౌడ్, పల్లె నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

రౌడీషీటర్లకు ఏసీపీ కౌన్సెలింగ్

అబిడ్స్, జూన్ 20: సంఘ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని గోషామహల్ ఏసీపీ కె.వెంకట్‌రెడ్డి గురువారం రౌడీషీటర్లను హెచ్చరించారు. మంగళ్‌హాట్ పోలీస్ స్టేషన్‌లో ఇన్‌స్పెక్టర్ ఎం.మహేశ్ గౌడ్‌తో కలిసి రౌడీషీటర్‌లకు కౌన్సెలింగ్ నిర్వహించారు. అనంతరం ఏసీపీ వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ.. రౌడీషీటర్లపై పోలీసుల ప్రత్యేక నిఘా ఉంటుందని, ఎలాంటి నేరాలకు పాల్పడరాదని హెచ్చరించారు.

సత్ప్రవర్తనతో మెలగాలి

చిక్కడపల్లి : రౌడీ షీటర్లు సత్ప్రవర్తనతో మెలగకుండా ఉంటే చర్యలు తప్పవని చిక్కడపల్లి ఇన్‌స్పెక్టర్ సీతయ్య అన్నారు. గురువారం పోలీస్ స్టేషన్‌లో రౌడీషీటర్ అనిల్‌తో పాటు ఇతర రౌడీ షీటర్లకు వారి కుటుంబ సభ్యులకు కౌన్సెలింగ్ ఇచ్చారు.

మాదాపూర్‌లోని అయ్యప్ప సొసైటీలో అక్రమ నిర్మాణాలను కూల్చివేసిన జీహెచ్ఎంసీ సిబ్బంది

అక్రమ నిర్మాణాల కూల్చివేత

మాదాపూర్, జూన్ 20: అక్రమ కట్టడాలకు అడ్డాగా మారిన అయ్యప్ప సొసైటీ నిర్మాణాలపై జీహెచ్ఎంసీ అధికారులు కొరడా ఝుళిపించారు. జోనల్ కమిషనర్ స్నేహ శబరీష్ ఆదేశాల మేరకు చందానగర్ సర్కిల్ ఉప కమిషనర్ వంశీకృష్ణ ఆధ్వర్యంలో ఏసీపీ రాజ్‌కుమార్ పర్యవేక్షణలో అక్రమ నిర్మాణాలను కూల్చివేశారు. మాదాపూర్ అయ్యప్ప సొసైటీలో మొదటి రోజు రెండు అక్రమ నిర్మాణాలను కూల్చివేశారు. ఈ సందర్భంగా చందానగర్ సర్కిల్ ఉప కమిషనర్ వంశీ కృష్ణ మాట్లాడుతూ.. అక్రమ నిర్మాణాలను ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించేది లేదన్నారు. అనుమతులు లేకుండా ఇష్టానుసారంగా నిర్మాణాలు చేపట్టడం సరికాదని, ఇప్పటికే పలు మార్లు హెచ్చరించినా పలువురు బిల్డర్లు అక్రమ నిర్మాణాలు ఆపడంలేదని, అటువంటి వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. ముమ్ముందు మరిన్ని అక్రమ నిర్మాణాలను కూల్చివేయడం జరుగుతుందని హెచ్చరించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

ఓం శివదుర్గా జ్యోతిష్యం

★వీరు శివదుర్గ దైవశక్తితో కేరళ సమాధి జపం సర్వమంత్ర సిద్ధి పొంది వున్నారు. ఆఘోర మరియు నాగసాధువులతో కలిసి సాధన పొంది వున్నారు. ఎటువంటి సమస్యలైనా 11 రోజులలో పరిష్కారం, శివం రోడ్. ఫోన్: 9866177085. NT-327846

WATER PROOFING

★సాయి బాలాజీ వాటర్ ప్రూఫింగ్: బిల్డింగ్, స్లాబ్, బాత్‌రూం, సైడ్‌వాల్స్, వాటర్ ట్యాంక్, సంప్, ఎనీ లీకేజ్, బ్రాండెడ్ కెమికల్స్‌తో, 10 సం।। గ్యారంటీతో చేయబడును. Ph: 9121195558. NT-333884

★Srinivas Water Proofing Service: Specialist in Walls, Slab Crack Filling, Water Tank Leakage, Old & New Bathrooms, Cellar Pressure Grouting. Warranty for 5 yrs. We also do Plumbing & Painting Works. Ph: 9912802431. NT-333876

PEST CONTROL

★చెదలు, బొద్దింకలు నివారణ. న్యూ కన్‌స్ట్రక్షన్ ట్రీట్‌మెంట్ 10 సంవత్సరాల గ్యారెంటీ మరియు శానిటైజర్ స్ప్రే కొరకు సంప్ర: 9392468282, 8333030227. NT-334110

PACKERS & MOVERS

★Sri Sai Packers & Movers Local and all over India, Resonable Price. Head Office Nacharam: 27176927, Ameerpet: 9866379391, DSNR: 9666993927, KKP: 9949513929, MP: 9848263927, ECIL: 9666983927. NT-334207

GOLD FINANCE

★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739. NT-334237

SAT/GRE/HOME TUITION

★SAT / GRE / IELTS Coaching at Student's home by 30+ yrs. Exp. Trainer, capable of Teaching both English and Maths. Excellent Scores! WhatsApp: 7337553535. NT-333702

HOME TUITIONS

★Walk-in-Interview for Home Tutors, School Teachers, Lecturers all Subjects @ Uppal Zone, Part Time/Full Time. DESU Educational Academy. 9701004500. NT-339521

OLD AGE HOME

★కొత్తగా స్థాపించిన హోమ్‌లో వృద్ధులు, వృద్ధ దంపతులు, బెడ్ పేషెంట్లకు భోజనం + వసతి, మెడికల్ రీజనబుల్ రేట్లతో సర్వీస్ చేయబడును. అతిథి సీనియర్ సిటిజన్స్ హోమ్, మూసారాంబాగ్. Ph: 9550012955. NT-333897

★ఒమేగా హోంకేర్: వంట/ఇంటిపని, వృద్ధులకు, పేషెంట్లను, చిన్నపిల్లలను 24 గం।। చూసుకొనుటకు మీ ఇంటి వద్దకే కేర్‌టేకర్స్‌ని పంపబడును, హైదరాబాద్. 8977639664, 8977639665. NT-327737

★వృద్ధులు & భార్యాభర్తలు A/c & N/C అటాచ్డ్ బాత్‌రూం, మేడిపల్లి/ఉప్పల్, వృద్ధులు, బెడ్ పేషెంట్లు, ECIL, చీర్యాల్ 'X' రోడ్, భోజన వసతి, 24/7 మెడికల్ సర్వీస్. Ph: 7981467036, 9391039990, 9515474083. NT-327838

CHITS

★కపిల్ చిట్స్ (Since 44 Years)లో 10, 25, 30 లక్షలు, 50 లక్షలు & 1 కోటి రూపాయల చిట్స్ కలవు. వేకెంట్ చిట్స్ కలవు. ఫోన్: 8464919899. NT-333891

PLOT FOR SALE



★బీబీనగర్ AIIMS హాస్పిటల్ దగ్గర్లో HMDA & RERA అప్రూవ్డ్ విల్లా ప్లాట్లు 75% లోన్‌తో/రామగిరి దగ్గర్లో DTCP & ఫాం ప్లాట్లు EMIతో కలవు. 9666703666. NT-320396

★VIJ హైవేకు చౌటుప్పల్ మున్సిపాలిటీలో 50 ఎకరాల HMDA & RERA ప్లాట్లు కలవు & ఇబ్రహీంపట్నం టౌన్‌కి దగ్గరలో BDL కంపెనీ ప్రక్కన 100 ఫీట్స్ రోడ్‌కు ప్లాట్లు కలవు. Ph: 9989032598. NT-333858

★కీసర బొమ్మలరామారం, HMDA లిమిట్స్‌లో గే।।క।। ఫుల్ డెవలప్‌మెంట్స్, 4 లైన్స్ రోడ్‌కు దగ్గరలో ప్లాట్స్ కలవు. Rs. 5,499/- per Sq.yd. Ph: 8121643053. NT-334239

★వరంగల్ హైవే, భువనగిరి బైపాస్ ఆనుకుని వివేరా హోటల్‌కి అతి సమీపంలో HMDA అప్రూవ్డ్ విల్లా ఓపెన్ ప్లాట్స్ కలవు. ఆల్ డెవలప్‌మెంట్స్, Spot రిజిస్ట్రేషన్, Bank Loan available. Ph: 9989032598. NT-3959

★ఘట్‌కేసర్‌కి అతి దగ్గరలో HMDA ప్లాట్లు తక్కువ ధరకు కలవు. ఇప్పుడే ఇళ్లు కట్టుకోవచ్చు. బీబీనగర్ & భువనగిరి వద్ద HMDA ప్లాట్లు కలవు. 9704695889, 9505980640. NT-333886

★ఆలేరు-కొలనుపాక DTCP వెంచర్‌లో ఓపెన్ ప్లాట్స్ కలవు. Sq.yd. – 6,999/– మాత్రమే. వివరాలకు: 7989747927, 8688980372. NT-334244

★101 Acres: HMDA & DTCP Approved Premium Villa & Commercial Plots 16,500 to 22,000 @ Srisailam Road / Maheshwaram & Sagar Road. Ph: 9900043444 / 9966632101. NT-325809

★FOXCONN Estates 25 Acers HMDA Villa Plots with Club House, Nr. Kongara Collectorate & Foxconn @ Eliminedu. Loans avail. 9676948961. NT-333873

FLAT FOR SALE

★కమర్షియల్ 2BHK, 1129 Sft., వెంకటాద్రి థియేటర్ బ్యాక్ సైడ్, దిల్‌సుఖ్‌నగర్, JNTU నిజాంపేట్ రోడ్‌లో హైటెన్షన్ రోడ్ 2BHK, 1015 Sft., W/F & చైతన్యపురి ఫణిగిరి కాలనీ 2BHK, 980 Sft. Ph: 9550615070. NT-333892

HOUSE FOR SALE

★Triplex Villas @ Kompally, just 100m away from Main Road, BUA 3200 Sft., Ground + 2 + Pent House, 4BHK, Home Theater, Gym, 2 Car Parkings: 7989823139, 9866809090. NT-327849

★వరంగల్ హైవే @ ఆలేరు టౌన్‌కి అతి సమీపంలో DTCP అప్రూవ్డ్ TLp No. 232/2022/H కేవలం @ 17.90 లక్షలకే indp ఇల్లు కట్టుకోవడానికి అనుకూలమైన స్థలం. స్పాట్ రిజిస్ట్రేషన్. Ph: 9030751733. NT-333878

FOR SALE

★తక్కువగా ఉపయోగించిన రెస్టారెంట్ S.S. కిచెన్ స్టఫ్స్: సింగిల్, డబుల్, ట్రిపుల్ బర్నర్, వర్క్ టేబుల్, డక్ట్, S.S. హుడ్ ఫిల్టర్స్‌తో, 5Hp మోటార్, వెట్ గ్రైండర్, ఫర్నిచర్ మొదలగునవి సేల్‌కి కలవు. Cont: 9395376092. NT-325909

WANTED

jobs Apply Now!

★ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీ ఉప్పల్ నందు మార్కెటింగ్ చేయుటకు టీమ్ లీడర్స్ / ఎగ్జిక్యూటివ్స్ / టెలికాలర్స్ అర్జెంటుగా కావలెను. మంచి కమీషన్ & ఇన్సెంటివ్స్ కలవు. 7702282121 / 9966411131. NT-328117

★రియల్ ఎస్టేట్ సంస్థ కొరకు సొంత కారు ఉండి, మా కంపెనీలో మార్కెటింగ్ చేయుటకు అనుభవం కల్గిన వారికి ఇదే మా ఆహ్వానం. సంప్రదించండి: 7981217883. NT-339520

★ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థలో పని చేయుటకు సిబ్బంది కావలెను. *Sales Executives-20 Nos.: Salary + Incentives. *Sales Managers-10 Nos.: Salary + Incentives. *Tele Callers-05 Nos.: Salary + Incentives. Call me: 7842229101, 6303886898. NT-333707

★ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీ కొరకు మార్కెటింగ్ చేయుటకు అనుభవం కలిగిన సిబ్బంది కావలెను. ME / MM / SMM / AGM మీరు పనిచేసే ప్రతి ఒక్కరికీ ఉత్తమ అవకాశం మేము Ph: 9000333325ని సపోర్ట్ చేస్తాము. NT-339516

CHANGE OF NAME

★I, NALLABOLU SUSHMA REDDY, W/o. Ponnala Vignan Reddy, R/o. Flat No. 05, B-Block, Madhvaram Serenity, Karmanghat, K.V.Ranga Reddy District-500 079, Telangana. Changed My Name as PONNALA SUSHMA REDDY. NT-327738

★I, BABULAL VARDAJI, R/o. H.No. 5-1-155, 2nd Floor, Poosala Basthi, Jambagh, Hyderabad-500 012, Telangana. Changed My Name as BABULAL PUROHIT. NT-327738

★I, SRINIVAS GAJJELA, R/o. H.No. Flat No. 203, Sai Sravya Enclave, Balaji Layout, Gajularamaram, Jeedimatla, Medchal-500 055. Changed My Name as SRINIVAS GAJJELI, S/o. Chandramouli Gajjeli. NT-327669

★I, CHARVI AGARWAL, D/o. Kamal Kishore Agarwal, R/o. 6-3-1239/1/B, Flat No. A402, V.K.Skycity, Raj Bhavan Road, Somajiguda, Hyderabad, TG-082. Change My Name as "CHARVEE AGARWAL". NT-327668

★I, MANTENA ASHOK SRINIVAS RAJU, S/o. Venkata Rama Raju Mantena, R/o. Plot No. 281F, Road No. 10B, Jubilee Hills, Hyd-33, declare that Name of mine has been erroneously written as MANTENA AS RAJU in My PAN Card. The actual Name of mine is MANTENA ASHOK SRINIVAS RAJU. NT-PB

LOST

★I, Y.SATYAVATHI, W/o. Late Y.Ramadasu, Aged 63 Yrs., Occ: Housewife, R/o. SRT 371, M.C.No: 7-2-592, Sanathnagar, Balanagar (M), Medchal-Malkajgiri (D), TS (S)-500 018. Lost My Original Plot Doc.No. 3995/1985, Dt: 10-07-1985, Registered at Hyd. District Register Office was misplaced, while I was proceeding from Sanathnagar to Ameerpet by City Bus on 10-06-2024. It was not traceout inspite of best efforts put in. Finder may Contact: 9515133278. NT-333895

★I, KHADARVALI POTHUGANTI, S/o. Khadarvali Pothuganti, R/o. Jeedimetla, M.M. Dist., have Lost My Passport No. R9313438 while travelling on bike from Suchitra to Kompally on 22/01/2024. If found, pls. Call: 8056034223. NT-Par

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

4 లైన్లకు రూ.400/- (5% GST Inclusive) ప్రతి అదనపు లైనుకు రూ.75/- Cell: 9848077857

ఆఫీసర్స్ కాలనీ, పెద్దంపేట్ : 9182777126 | బంజారాహిల్స్ : 9182777805
ఉప్పల్, తార్నాక : 9182777806 | బి.ఎన్.రెడ్డి నగర్, హయత్‌నగర్ : 9182777204
ఎల్.బి.నగర్, వనస్థలిపురం : 9182777209 | కూకట్‌పల్లి, బాలానగర్ : 9182777205
మల్కాజ్‌గిరి, E.C.I.L : 9182777125 | మన్సూరాబాద్, వనస్థలిపురం : 9182777202

TELANGANA STATE CO-OPERATIVE APEX BANK LTD.
(State Govt. Partn